# మున్సిపల్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**- మౌళిక వసతులపై ఆరాతీసిన కలెక్టర్ హనుమంతరావు**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో టాక్స్ కలెక్షన్ ఇప్పటివరకు ఎంత జరిగిందని మున్సిపాలిటీ కమిషనర్ ను అడిగగా

4లో..






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | www.prajajyothinews.com | పేజీలు :10




# ఎమ్మెల్సీ ఎన్నికల.. పోలింగ్ ప్రశాంతం

- ఎలాంటి ఫిర్యాదులు అందలేదు
- అందరి సహకారంతో ఎన్నికలు సజావుగా పూర్తి
- కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు
- స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్
- మార్చి 3 న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్
- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి
- వెబ్ కాస్టింగ్ ద్వారా 12 జిల్లాల పోలింగ్ సరళి పరిశీలన
- అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో అత్యల్పంగా హనుమకొండలో పోలింగ్ నమోదు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్, వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్, ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏఆర్ఓ లు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎం ఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్ గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు

వివరాలు 7లో..

## భక్తి శ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా గురువారం తెల్లవారు జామున ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ముందుగా నామేశ్వరస్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలను పల్లకిలలో బొడ్రాయి సమీపంలోని ఎరకేశ్వరస్వామి దేవాలయానికి తీసుకువచ్చారు.ఉపవాస దీక్షలు,జాగరణ చేసే భక్తులు భారీగా తరలిరావడంతో

3లో..

### సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నంలో

# ప్రభుత్వం విఫలం

**- మాజీ మంత్రులు హరీష్ రావు**

**నిడమనూరు, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** :ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గత ఆరు రోజుల క్రితం జరిగిన పకృతి విపత్తు సంఘటన నేపథ్యంలో ప్రతిపక్షల నుంచి ఎలాంటి విఘాతం కలగకూడదని ఓపికతో ఉన్నామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు మండిపడ్డారు.

3లో..



# నేడు మిర్యాలగూడ కు రానున్న బిసి కమిషన్ సభ్యుడు సురేందర్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27, ( ప్రజాజ్యోతి ):**- తెలంగాణ రాష్ట్ర బి సి కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ ఈ నెల 28న మిర్యాలగూడ కు రానున్నారని స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు, సహాయ బిసి సంక్షేమ శాఖాధి కారి ఎస్తేరు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ లు గురువారం తెలిపారు. హైదరాబాద్ నుండి బయలు దేరి సురేందర్ మిర్యాలగూడ మున్సిపల్ కార్యాల యానికి చేరుకుని మీటింగ్ హాలులో కులగణన, సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

# సూర్యాపేట జిల్లాలో 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు

**- పోలింగ్ సరళిని పరిశీలించిన**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**సూర్యాపేట ఆనంద విద్య నిలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఆనంద విద్య నిలయం పోలింగ్ కేంద్రంలో 991 ఓట్లలకు గాను 935 ఓట్లు పోలయ్యాయి,దానిలో పురుషులు 548,స్త్రీలు 387 ఓట్లు వేసారని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2664 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు,డిఎస్పి రవి,తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్లు అమలు చేయాలంటూ....!

## చైర్మన్ బాలకిష్టా రెడ్డి కి వినతి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27,( ప్రజాజ్యోతి ):** ధనార్జనే ధ్యేయంగా పుట్టుకొచ్చిన ప్రైవేట్ యూనివర్సిటీలలో బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బిసి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా పేద ప్రజల రక్తాన్ని జలగల్లా పీడిస్తూ లక్షలకు లక్షల రూపాయలు బడుగు బలహీన వర్గాల విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్నారని కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రైవేట్ యూనివర్సిటీలు విఫలమయ్యాయని అన్నారు. కొన్ని యూనివర్సిటీలు ఏలాంటి అర్హతలు లేకుండా అక్రమార్గంలో దొంగ పత్రా లు సృష్టించి అధికారులను మచ్చిక చేసుకొని, ముడుపులు ఇచ్చి నాక్ ,ఎన్ బి ఎ అక్రిడియేషన్ పొంది విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని వాటినీ గుర్తించి క్షుణంగా తనీఖీ లు చేయాలనీ కోరారు.

# అభిషేక ప్రియుడైన భోలాశంకరుడికి దర్శనానికి కిక్కిరిసిన భక్తజనం

**-శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న-నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి,**

**-ముప్పారం శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం లో పాల్గొన్న నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, దేవాలయ చైర్మన్ సుంకి మల్లప్ప**







**నిడమనూరు, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహొత్సవానికి ముఖ్య అతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ,తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి , కొండా శ్రీనివాస్ రెడ్డి ,ముంగి శివమారయ్య, గడ్డం సాగర్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ యంపిటిసి ఆలంపల్లి మైసయ్య, మాజీ సర్పంచ్ చిలకల గంగాధర్, మాజీ యంపిటిసి కంచి పాపయ్య, శెట్టి వీరేశం, దారం యాదగిరి, గణపురం వెంకన్న, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ,చ ామల మధుసూదన్ రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల నాగార్జున రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి, నితిన్, తేరా అఖిల్ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు ముప్పారం గ్రామస్థులు ,తదితరులు, పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ లేదు, పాడు లేదు

**- ఫ్రీ చికెన్ ఫ్రై, ఎగ్స్ కు బారులు తీరిన జనాలు**

**- వెన్ కాబ్ ఆధ్వర్యంలో ఉచిత చికెన్ ఫ్రై ఎగ్స్ పంపిణీ**



**నకిరేకల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**ఒక పక్క తెలుగు రాష్ట్రాలలో బయలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి భయాందోళనకు గురిచేస్తున్నాయి. కోళ్లకు వ్యాధి వ్యాప్తి చెంది వేలాది కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో పూర్తిగా అనేక ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. దీంతో నిర్వాహకులు బేరాలు లేక ఆందోళన చెందుతున్నారు. అయినా ధరలో మాత్రం రూ. 160 నుండి రూ. 180 వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. నిత్యం వార్తల్లో రావడం మూలంగా చికెన్ వంటకాలకు చికెన్ ప్రియులు దూరంగా ఉంటున్నారు. ఫిష్, మటన వైపు ప్రజలు ఎక్కువ ముగ్గు చూపుతున్నారు. దీంతో వాటి ధరలు ఆకాశాని అంటుతున్నాయి. ఒకవైపు డాక్టర్లు చికెన్ వాడటం వల్ల ఎలాంటి ఎఫెక్ట్ ఉండదని చెబుతున్నారు. ఎందుకంటే మనం 70 నుండి 80 శాతం బాయిల్డ్ చేసి వంటకాలు నిర్వహిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని డాక్టర్లు చెబుతున్నారు. అయినా ప్రజలు మాత్రం అపోహలతో ఆందోళన చెందుతున్నారు. ఫ్రీ చికెన్ ఫ్రై,ఎగ్స్ కు జనాలు బారుని తీరారు. నకిరేకల్ పట్టణంలో ఇందిరాగాంధీ సెంటర్లో వెన్ కాబ్ పౌల్ట్రీ ఆధ్వర్యంలో ఫ్రీగా చికెన్ ఫ్రై ఎగ్స్ పంపిణీ చేశారు. దీంతో ప్రజలు బారులు తీరి అందిన కాడికి తిన్నారు. కొంతమందికి దొరకపోవటంతో వెనుతిరిగి పోయారు.

# లారీ డ్రైవర్ల సామాజిక సేవ



**చింతలపాలెం మేళ్లచెరువు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** : మేళ్లచెరువు మహాశివరాత్రి జాతర సందర్భంగా జయహొ రథ సారధి లారీ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో జాతరకు విచ్చేసిన భక్తులకు రెండవ రోజు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. డ్రైవర్ మేలుకో మార్పు మొదలైంది అనే నినాదంతో డ్రైవర్లు జాతరకు వచ్చిన భక్తులకు కోసం సేవ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి మహా శివరాత్రి జాతర రాష్ట్రంలోని పెద్ద ఎత్తున జరుగుతుందని. రెండవ రోజు జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి భక్తులు తరలివచ్చారని, వారి సౌకర్యార్థం లారీ డ్రైవర్ల యూనియన్ జయహొ రథ సారధి వ్యవస్థపాక అధ్యక్షులు యెలేటి వాసు, రాష్ట్ర ఇంచార్జ్ పులి ఉపేందర్ ఆదేశాలు మేరకు మేళ్లచెరువు మండల ఇంచార్జ్ వెళ్ళుట్ల శేషు ఆధ్వర్యంలో రెండవ రోజు భారీ ఎత్తున మంచి నీటి ప్యాకెట్లు సరఫరా చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల ఇంచార్జ్ తుపాకులు సాయి, గౌరారం ఖాజా, ముత్యాల నాగరాజు, శేషం ఇశ్రాయేలు, మందడి సత్యనారాయణ రెడ్డి, శేషం ప్రసాద్, కారింగుల నరసింహారావు, కీర్తి శ్రీను, బత్తిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**నకిరేకల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 202 ఓట్లకు గాను 197 ఓట్లు పోలయ్యాయి

# గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

**నకిరేకల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** నార్కట్ పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన దుంతూరి శంకర్ గౌడ్ తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో మృతి చెందాడు. ప్రమాదవశాత్తు మృతిచెందిన శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు.

## సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నంలో

# ప్రభుత్వం పూర్తిగా విఫలం

### - మాజీ మంత్రులు హరీష్ రావు



**నిడమనూరు, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గత ఆరు రోజుల క్రితం జరిగిన పకృతి విపత్తు సంఘటన నేపథ్యంలో ప్రతిపక్షల నుంచి ఎలాంటి విఘాతం కలగకూడదని ఓపికతో ఉన్నామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు మండిపడ్డారు. గురువారం హరీష్ రావు, స్థానిక జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ మంత్రులు ,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు ఎస్ఎల్‌బీసీ ప్రమాద స్థల పర్యటన చేపట్టారు. అనంతరం ఎస్ఎల్‌బీసీ సొరంగం ముఖద్వారం వద్దకు వెళ్లి..అక్కడ ఉన్న ఎన్డీఆర్ఎఫ్ ఆర్మీ నేవీ ఇతర రెస్క్యూ బృందాలతో జరుగుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు.
అనంతరం జిపి కంపెనీ కార్యాలయం బయట మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు మాట్లాడుతూ..ఎస్ఎల్‌బీసీ దుర్ఘటలపై పకృతి విపత్తు అయినప్పటికీ ఆరు రోజులు గడిచినా కూడా ప్రభుత్వం సహాయక చర్యలపై సంపూర్ణ స్పష్టత ఇవ్వలేకపోయిందని మండిపడ్డారు. మంత్రులు ,ఎమ్మెల్యేలు హెలికాప్టర్ ద్వారా రాకపోకనే కనిపిస్తుందని, పురోగతి మాత్రం శూన్యం ఉందన్నారు. ప్రధానంగా రెస్క్యూ బృందాలతో సమన్వయం చేయడంలో మంత్రులు యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందన్నారు.

**-తట్టెడు మట్టి తీశారు.. 8మంది ప్రాణాలకు భరోసా ఏది...**

ఆరు రోజుల తర్వాత తట్టెడు మట్టి మాత్రమే తీశారని, ప్రభుత్వం ఏం ఆలోచన చేస్తుందని మండిపడ్డారు. సొరంగంలో చిక్కుపోయిన వారి పట్ల ఎలాంటి అభిప్రాయం ఉందని, సీఎం సొంత జిల్లాలో దురదృష్టకర సంఘటన చోటు చేసుకుంటే..ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారన్నారు. అలాగే బాధ్యత కుటుంబాలను పరామర్శించకపోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రెస్క్యూ ఆపరేషన్ ద్వారా ఎన్డీఆర్ఎఫ్  బృందాలు చేస్తున్న ప్రయత్నాలు బాగున్నాయన్నారు. తమకు ఉన్న అనుభవంతో ప్రాజెక్టు సందర్శించి ప్రతిపక్ష తరపున ప్రభుత్వానికి సూచనలు చేద్దామని వస్తే..ఎస్ఎల్బీసీ సంఘర్షణ సందర్భంగా అడ్డంకులు కల్పించడం,ఎస్ఎల్బీసీ సొరంగంలోకి అనుమతులు లేవని వెళ్లనియకపోవడం,అలాగే బాధిత కుటుంబాలను పరామర్శిద్దమంటే వారిని దాచిపెట్టిన తీరు తదితర విషయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి నివి రైల్వే ఎన్ డి ఆర్ ఎఫ్, రాట్ హోల్ మైనస్ తదితర బృందాలతో ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా సమన్వయం చేయడంలో..పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రధానంగా మంత్రులు ఈ ఘటనపై హెలికాప్టర్ ద్వారా ఒక టూరిస్టు ప్రదేశంకు వచ్చినట్టు రోజువారి రాకపోకలు చేస్తున్నారని,పొరుగు రాష్ట్ర కార్మికులు అయినంత మాత్రాన అంత నిర్లక్ష్యంగా ఉండడం సమంజసం కాదన్నారు. సొరంగంలో కన్వీర్ బెల్టు మరమ్మత్తులు ఈరోజు వరకు కూడా జరగలేదని,సీరియస్ గా అదే జరిగి ఉంటే ఇప్పటికే సహాయం చర్యలు వేగవంతం అయ్యేవని ఆశాభావం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం వైఫల్యం వల్లనే ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనకు కారణమని, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితమని, అలా మాట్లాడడానికి కనీసం సిగ్గుండాలని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. అలాగే జూపల్లి కృష్ణారావు పార్టీ మారి, ఆనాడు ఎస్ఎల్బిసి 12 కిలోమీటర్లు పూర్తయిన సంగతి మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.

**ప్రతి పక్షంగా ఇచ్చే సలహాలు ఇవే...**

బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం సీఎం రేవంత్ రెడ్డి సరైన డైరెక్షన్ లో వెళ్లి.. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని తక్షణమే కాపాడేలా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి అన్నారు. రెస్క్యూ బృందాలను మూడు షిఫ్ట్ లలో రౌండ్ ద క్లాత్ మాదిరిగా పనులు జరిగేలా చూడాలని, తక్షణమే కన్వీర్ బెల్ట్ ను మరమ్మతు చేసి..వారిని సురక్షితంగా కాపాడాలని సూచనలు చేశారు. మంత్రులకు ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని, వారిలో కుర్చీల ఆట మొదలైందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్ తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా గురువారం తెల్లవారు జామున ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ముందుగా నామేశ్వరస్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలను పల్లకిలలో బొడ్రాయి సమీపంలోని ఎరకేశ్వరస్వామి దేవాలయానికి తీసుకువచ్చారు.ఉపవాస దీక్షలు,జాగరణ చేసే భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయం కిక్కిరిసింది.గ్రామ పురోహితులు పులి హరి ప్రసాద శర్మ, ఆలయ వంశపారంపర్యం ప్రధాన అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ సంప్రదాయ బద్దంగా కళ్యాణ తంతు నిర్వహించారు.

**ఆకట్టుకున్న ఊరేగింపు**

మహా శివరాత్రి వేడుకలలో భాగంగా నిర్వహించే శివ పార్వతుల కళ్యాణం మహోత్సవానికి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట నిర్వహించడం ఆనవాయితీ.అదే క్రమంలో నిర్వహించిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టకుంది.నెమిలి పించంతో చేసిన టోపీలు,ముందు రెండు పశువుల కొమ్ములు,మధ్యలో ఓ అద్దం,చుట్టూ రంగురంగుల అలంకరణ వస్తువులు,భుజానికి అడవి జంతువుల తోలు,నడుము,కాళ్లకు గజ్జెలు,వేసిన ఆదివాసీ నృత్యాలు ఒకవైపు,మరో వైపు మహిళల కోలాట ప్రదర్శనలతో భక్త జనం పులకరించారు.



## సిజ్ చేసిన ఇసుక వేలం పాట... ఎమ్మార్వో



తహశీల్దార్ వారి కార్యాలయము,
చౌటుప్పల్ మండలం

బహిరంగ వేలం ప్రకటన

నెం. ఎ/214/2025

తేది. 25-02-2025

విషయము :- చౌటుప్పల మండలం – ఇసుక అక్రమ రవాణా – సీజ్ చేసిన ఇసుకను బహిరంగ వేలం ప్రకటన ద్వారా అమ్ముటకై – ప్రకటన జారీ చేయుట గురించి.

సూచన :- 1) SHO, చౌటుప్పల్ గారి C.No.112/Crime/SHO-CTPL/2025, Dt:13.02.2025.
2) SHO, చౌటుప్పల్ గారి C.No.113/Crime/SHO-CTPL/2025, Dt:13.02.2025.
3) SHO, చౌటుప్పల్ గారి C.No.114/Crime/SHO-CTPL/2025, Dt:13.02.2025.

***

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా ! చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ వారి C.No.112/Crime/SHO-CTPL/2025, Dt:13.02.2025, C.No.113/Crime/SHO-CTPL/2025, Dt:13.02.2025 & C.No.114/Crime/SHO-CTPL/2025, Dt:13.02.2025 ద్వారా అక్రమంగా తరలిస్తున్న (272) టన్నుల ఇసుకను సీజ్ చేసి ఈ కార్యాలయమునకు లేఖ ద్వారా తెలియజేయనైనది.

ఇట్టి ఇసుకను వేలం తేది: 01- 03 -2025 రోజున సమయం ఉదయం 11.00 గంటలకు తహశీల్దార్ కార్యాలయం, చౌటుప్పల్ ఆవరణములో జరుపబడును. వేలంలో ఇసుకను పొందిన వారు మొత్తం రూపాయలను వెంటనే చెల్లించవలెను.

గమనిక:- ఏ కారణం లేకుండా వేలం నిలిపివేయుటకు / రద్దు చేయుటకు ఈ దిగువ సంతకం చేసిన అధికారికి సర్వహక్కులు కలవు. ఇసుకను వేలం నందు పొందినవారు ఇసుకను వారి సొంత ఖర్చుతో తరలించుకొనవలెను.

తహశీల్దార్
చౌటుప్పల్ మండలం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ) :** అక్రమంగా టిప్పర్లు, టక్టర్లపై తరలిస్తున సమయం లో అధికారులు పట్టుకొని సిజ్ చేసిన 272 టన్నుల ఇసుక నిల్వలను మార్చి 1 న వేలం పాట నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణ గురువారం  ఒక ప్రకటనలో తెలిపారు.టన్నుకు రూ.600 ధర నిర్ణయించామని పేర్కొన్నారు.మార్చి 1 న  చౌటుప్పల్ ఎమ్మార్వో  కార్యాలయం లో అవరణంలో  11 గంటలకు వేలం  వేయనున్నట్లు ఆయన తెలిపారు.  ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొని కోరారు.

## వైభవోపేతంగా శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. గురువారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రథోత్సవం నగర పురవీధుల గుండా మేల తాళాలతో ఊరేగిస్తూ దేవాలయం వద్దకు తీసుకురావడం జరిగింది. అనంతరం నక్క శ్రీనివాస్ శివ సహకారంతో భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 101 యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగూరి బాలకృష్ణ గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్ కుమార్ ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి వంగూరి సత్యనారాయణ సహ కార్యదర్శి చేరాల లింగస్వామి కోశాధికారి వంగూరి శివశంకర్ క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ మాజీ అధ్యక్షులు వంగూరి క్రాంతి కుమార్ పుప్పాల రవి చేరాల నవీన్ కట్కూరి లింగస్వామి సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణానికి పుస్తె మెట్టెలు బహుకరణ

### - జిల్లా కాంగ్రెస్ నాయకులు శివారెడ్డికి ఘన సన్మానం



**నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జల శివారెడ్డి స్వామివారి కళ్యాణం మహోత్సవానికి పుస్తె మెట్టలు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు గురువారం స్వామి వారి ఆలయ సన్నిధిలో శాలువా,స్వామివారి షీల్డ్ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, నాంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య మరియు ఎస్కే చాంద్ పాషా,సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి ,శేఖర్,మురళీ, ఉషా,నాగరాజు, జైపాల్ రెడ్డి,కృష్ణయ్య, రఘుపతి ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సహాయక కేంద్రం ఏర్పాటు



**నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజా జ్యోతి):**టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సహాయక కేంద్రం ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మరోసారి ఓటు వేసిన ఉపాధ్యాయులందరికీ టీఎస్ యుటిఎఫ్ మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ, మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి  కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లేటి వెంకన్న, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బత్తుల యాదయ్య, కోశాధికారి రాస మండలం శ్రవణ్, గాదేపాక సైదులు, టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ ,కత్తి కృష్ణారెడ్డి, గిరి యాదయ్య, కామనబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**- బిఆరెస్ నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** క్రీడలతోనే మానసిక శారీరక ఉల్లాసం ఉంటుందని కావున యువత క్రీడల్లో రాణించాలని బిఆరెస్ నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో శివరాత్రి పర్వదినంన గ్రామస్తులకు మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ సర్వీ శివ కుమార్ గౌడ్ బొమ్మగోని పరమేష్ గౌడ్ తీగల లక్ష్మికాంత్ రెడ్డి బొడిగే వెంకటేష్ గౌడ వంగాల కిషన్ గౌడ్ సుంకరి బాలరాజు గౌడ్ ఆర్థిక సహకారంతో వంకమామిడి క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి భరత్ టీమ్ రెండవ బహుమతి పరమేష్ టీమ్ విజయం సాధించాయి. అనంతరం గెలుపొందిన టీమ్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూర్వి సత్యనారాయణ మాజీ సర్పంచ్ బొడిగే శంకరయ్య బొడిగే మలయ్య వాకిటి పద్మ రెడ్డి సుంకరి జంగయ్య ఉడుతల యాదగిరి చుక్క యాదయ్య చెక్క నర్సింహ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా తూమాటి నాగిరెడ్డి ఝాన్సీ పెళ్లిరోజు వేడుక





**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి నాగిరెడ్డి ఝాన్సీ దంపతుల 25వ పెళ్లిరోజు వేడుక గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు నాయకులు, వివాహ మహొూత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుక్కడుపు నాగరాజు, ఇర్ల నవరోత్తంరెడ్డి, కుక్కడుపు సైదులు, చుక్కా బ్రహ్మం, సిద్దు ,హేమంతు, కృష్ణ రెడ్డి, చంద్రశేఖర్, డానియల్, రామదాసు, వీరేందర్, ఇస్సాకు, బుచ్చిరామయ్య, బహుదిన్, ప్రవీణ్, సాయి అఖిల్, పవన్ , చంద్రశేఖర్, పాపయ్య ,తిరుపతిరావు, శంకర్, అనిల్, తిరుమలి, పవన్ ప్రవీణు ప్రేమ్చంద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా చింతకుంట్ల గ్రామంలో కబడ్డీ పోటీలు



**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 27,(ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవాలతో మహాశివరాత్రి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆర్గనైజర్లు కావట్టి వెంకటేష్ యాదవ్, వెంకటాచారి, బొంత వేణు టీం మొదటి బహుమతి 3000 రూపాయలు రెండవ బహుమతి శ్రీశైలం టీం 2000 రూపాయలు ఈ ప్రైజ్ మనీ బచ్చనమొని జోగయ్య యాదవ్ ఇవ్వడం జరిగింది. కబడ్డీ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి షీల్డ్ పంది హరికృష్ణ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, శవ వెంకటయ్య, ఆంజనేయులు, శ్రీరాములు, రామకృష్ణ, అనిల్, ఎల్లయ్య, కృష్ణ, వెంకటయ్య, సైదులు, వినోద్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**- మౌళిక వసతులపై ఆరాతీసిన కలెక్టర్ హనుమంతరావు**





**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో టాక్స్ కలెక్షన్ ఇప్పటివరకు ఎంత జరిగిందని మున్సిపాలిటీ కమిషనర్ ను అడిగగా మున్సిపల్ కమిషనర్ 49శాతం అని చెప్పడం జరిగింది. టాక్స్ కలెక్షన్ డిమాండ్ నోటీసులు ఇచ్చారా అని కలెక్టర్ ప్రశ్నించారు. టాక్స్ కలెక్షన్ స్పీడ్ అప్ చేయాలని కమిషనర్ ను ఆదేశించడం జరిగింది. అలాగే వార్డ్ ఆఫీసర్ లను మీరు ప్రతిరోజు ఎంత టాక్స్ కలెక్షన్ చేస్తున్నారా కలక్షన్ చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తున్నారా లేద ఆని అడిగి తెలుసుకోవడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నారా? లేదా?మున్సిపాలిటీలో నర్సరీలు ఉన్నాయా? మున్సిపాలిటీలో బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. టియుఎఫ్ఐడిసి పనులకు సంబంధించి పనులు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకోవడం జరిగింది. హెచ్. ఎమ్.డి. ఏకి సంబంధించిన లేఔట్కి రిజిస్ట్రేషన్ మెయింటైన్ చేయాలని సిబ్బంది ఆదేశించడం జరిగింది.ఎల్.ఆర్.ఎస్ అప్లికేషన్స్ త్వరగా పూర్తి చేయాలనీ కమిషనర్ ను ఆదేశించారు. బిల్డింగ్ పర్మిషన్ లు వెంటనే ఇవ్వాలి పెండింగ్ లో ఉంచకూడదు అని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం వార్డులలో శానిటేషన్ తప్పకుండా చేయాలనీ సిబ్బంది అందరు కూడా వార్డులలో ఉండే విధముగా చూడాలని సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజ న్ కుమార్ రెడ్డి ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం లో అవినీతి అక్రమాల పై న్యాయ విచారణ జరపాలి తెలంగాణ ప్రజా ఫ్రంట్



**భువనగిరి,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాసాల నర్సింహ్మా , అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమయంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ అంబన్న, జిల్లా అధ్యక్షుడు కాశపాక మహేష్, మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు 16 నెంబర్ ప్యాకేజీ అయిన స్థానిక బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నాన్యత ప్రమాణాలు పాటించకుండా అవకతవకలకు పాల్పడ్డి డ్యాం సేఫ్టీ నీ గాలికి వదిలేసి వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటూ అవినీతికి పాల్పడుతుంటే అధికార యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ చూసి చూడనట్టు వ్యవహరించడం సిగ్గు చేటని ఈ నాణ్యత లోపాలకారణంగా భౌవిష్యత్ లో ఎదైనా ప్రమాదం జరిగితే అప్పుడు దానికి బాధ్యులు,ఎవరిని ప్రశ్నిస్తూ అదే సందర్భం లో,ప్రాజెక్టు కట్టను తవ్వి కొత్తగా నిర్మిస్తున్న ఇరవై హైటెన్షన్ ఎలక్ట్రిక్ టవర్స్ కారణంగా డ్యాం సేఫ్టీ మరింత ప్రమాదకరంగా మారుతుందని అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే బస్వాపూర్ గ్రామమే కాకుండా అనేక,గ్రామాలకు పెను ముప్పుగా మారుతుందని స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని వెంటనే ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించి ప్రాజెక్టు పరిధిలో,జంగుతున్న నిర్మాణాలైన ప్రధాన కట్ట కాలువలపై ఇతర నిర్మాణాలు వాటి సేఫ్టీ కి సంబంధించిన నాణ్యత ప్రమాణాలపై సంపూర్ణంగా న్యాయ విచారణ జరిపించి సంబంధిత బాధ్యులపై ,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే సందర్భంలో ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు,ఇంకా నష్టపరిహారం చెల్లించాలని వారికి వేంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే ప్రజా ఫ్రంట్ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని తెలియ జేసారు.ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కావాలి యాదయ్య,సహాయ కార్యదర్శి రాసాల బాల స్వామి,జిల్లా కమిటీ సభ్యులు కుకుట్ల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం






**కోదాడ టౌన్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ, వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ముదుంబ విష్ణు, లక్ష్మణాచార్య మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు. స్వామివార్లకు నూతన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను యాదా శ్రీనివాసరావు-మీనా, ఉపేందర్-సంగీత, గుండపనేని వెంకట సత్యనారాయణ - సునీత, కుక్కడపు కోటేశ్వరరావు - కవిత దంపతులు అందజేశారు. వేణుగోపాలస్వామి దేవాలయం చైర్మన్ అమరనాయని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, కోదాడ సొసైటీ డైరెక్టర్ బుడిగె నాని, గుండపనేని ప్రభాకరరావు దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, వేంకటేశ్వర్లు, సత్యనారాయణ, వీరబాబు కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు..

# డ్రై పోర్టు ప్రాజెక్టు నిజమా......?



**నల్గొండ పిబ్రవరి 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**: ప్రత్యేక కథనం: ప్రముఖ తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధించి ఒక అద్భుత విజయాన్ని సాధించింది ఈ విషయము రాజకీయ రంగంలో గొప్ప మార్పులు సూచిస్తుందని చెప్పవచ్చు అయితే ఈ కొత్త ప్రభుత్వానికి ప్రజల మనసులను గెలవడంలో ఒక కీలక అంశంగా మారింది డ్రైపోర్ట్ ప్రాజెక్ట్......

**- డ్రై పోర్ట్ ప్రాజెక్టు ప్రాముఖ్యత.....**

డ్రై కోర్టు అంటే సముద్ర బంధారగావులను పోలిన భూమిలో లాజిస్టిక్ సౌకర్యాలను కల్పించే ప్రత్యేక ప్రదేశం ఇది రవాణా వ్యాపారం,మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద దోహదం చేస్తుంది నల్లగొండకు ఈ ప్రాజెక్టు అమలు చేస్తే సమీప నగరాలు రవాణా మార్గాలు, సాంకేతికతలను మరింత మెరుగుపరిచే అవకాశం ఉంటుంది.

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఉందా.....**

ప్రజలు ఇచ్చిన ఓటు కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని తెలిపే అవకాశాన్ని అందించింది ఇప్పుడు వారి చేతిలో బలమైన ప్రాజెక్టులు మరింత అభివృద్ధి,స్థానిక ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయడం కోసం ఒక అద్భుతమైన అవకాశం ఉంది అది ఎలా నలగొండ జిల్లాలో డ్రై పోర్టు ప్రాజెక్టు ప్రారంభించడం వారి విజయాన్ని మరింత ఘనతనిచ్చి ఒక గొప్ప మార్గం కావచ్చు.

**- ముగింపు....**

కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లాలో డ్రై పోర్టు ప్రాజెక్టు ప్రారంభించి ప్రజల అంచనాలను అందుకుంటే అది వారి అభివృద్ధి పట్ల చూపిన ఆచరణాత్మక సంకల్పాన్ని తెలియజేస్తుంది తద్వారా ప్రజలు మనసులు గెలుచుకునే అవకాశం ఉంది....

## మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):**తిరుమలగిరి(సాగర్) మండలంలోని రాజవరం గ్రామంలో దట్టమైన అడవులలో వెలిసిన మల్లప్ప స్వామి దేవాలయంలో గురువారం నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి రాకతో యువకులు ఘనంగా స్వాగతం పలికారు. మొదటగా రాజవరం గ్రామంలో యువకులు నిర్వహించిన దేవుడి ప్రభలను ప్రారభించి, ప్రతేక పూజలు నిర్వహించారు. తదనంతరం మల్లప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరమా శివుని కరుణ కటక్షలతో నాగార్జునసాగర్ నియోజకవర్గ, తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి కి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లిపెద్ది రాజు యాదవ్, మాజీ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు, తాజా మాజీ సర్పంచ్ పోలేపల్లి రమణ అంజయ్య, బోయగూడెం తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, కొత్తపల్లి పిఎసియస్ డైరెక్టర్ దేశ బాలు నాయక్, మాజీ సర్పంచ్ రంగసాయి నాయక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పుల్లం రాజు,గ్రామస్తులు గొల్లపల్లి వెంకట రమణ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు చుక్క పెద లచ్చయ్య, చౌడబోయిన శ్రీనివాస్, బండి అంజి, కల్మల చెరువు గురులింగం, పోలేపల్లి శ్రీనివాస్, యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు, గడ్డమీది నాగార్జున, రవీంద్ర చారి, ఇసుక మల్లి, మద్దిమడుగు మహేష్, లింగాల శంకర్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఏసియన్ ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- నాణ్యమైన పరికరాలు అతి తక్కువ ధరలకే**

**- కమర్షియల్,ఇండస్ట్రియల్, రెసిడెన్షియల్ కోసం**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**




**నల్గొండ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**పట్టణ ప్రజలకు అందుబాటులో ఏసియన్ ఎంటర్ప్రైజెస్ నూతన గృహాలకు ఇండస్ట్రియల్ కు గృహెూపకరణలను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు.పట్టణంలోని ఎల్ పి టి మార్కెట్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసియ న్ ఎంటర్ప్రైజెస్ ను స్థానిక మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నిర్వాహకులతో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రజల సౌకర్యార్థం ఏసియన్ ఎంటర్ప్రైజేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు.అతి తక్కువ ధరలకు అందించే నాణ్యమైన పరికరాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కమర్షియల్,ఇండస్ట్రియల్, రెసిడెన్షియల్ కోసం ఏసియన్ ఎంటర్ప్రైజెస్ ను సంప్రదించాలని కోరారు.అనంతరం యజమాన్యం అబ్దుల్ మజ్హార్ అతిధులను సాల్వలతో సన్మానించారు.అనంతరం ఏసియన్ ఎంటర్ప్రైజెస్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ బషీర్, మాజీ కౌన్సిలర్లు మారగోని నవీన్ కుమార్ గౌడ్, ప్రదీప్ నాయక్,ఎండి సమద్, ఎండి ఇంతియాజ్ హాలీ, డాక్టర్ ఏ ఏ ఖాన్, ఎండి బాబా, పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

### ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంను సందర్శించిన కలెక్టర్



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**ఉమ్మడి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ భూదాన్ పోచంపల్లిలో ప్రశాంతంగా ముగిసింది. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లును పరిశీలించారు. మొత్తం 48 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉండగా సాయంత్రం 4 గంటల వరకు 46 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 29, మహిళలు 17 మొత్తం పోలింగ్ శాతం 95.83 గా నమోదయింది అని ఎన్నికల అధికారి తెలిపారు. వీరితోపాటు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపి మధుసూదన్, మండల వైద్యాధికారి శ్రీవాణి,పోచంపల్లి ఎస్ ఐ భాస్కర్ రెడ్డి, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల రి సర్వేను పారదర్శకంగా చేయాలి

**- హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు**



**మఠంపల్లి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు .గురువారం మఠంపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ఆఫీసులో అన్ని శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల రీ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సర్వేను పూర్తి చేయాలని అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ,ఇరిగేషన్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, కార్యదర్శులు పాల్గొన్నారు. మండల ంలోని రఘునాథపాలెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎంపీడీవో జగదీష్ కుమార్, ఎమ్మార్వో లావూరి మంగ,పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు.ఇళ్ల సర్వేను పారదర్శకంగా అర్హులకు గుర్తించి ఇళ్లు లేని నిరుపేదలను వర్తించేలా వారికి లబ్ధి చేకూర్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఉమా నాగ లింగేశ్వర స్వామి ఊరేగింపు



**నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో శ్రీ ఉమా నాగ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం ముగిశాయి. చివరి రోజు స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాంపల్లి పట్టణ కేంద్రంలో స్వామివారిని భక్తులు డిజె సప్పులతో భక్తి ఆటపాటలతో పల్లకిలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు భక్తులు స్వామి వారికి మంగళ హారతులు పట్టారు. ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఊరేగింపు భక్తితో ఆసక్తిగా తొలగించారు.స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఊరేగింపు కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన శివలింగం ప్రతిష్టాపన చేసిన రామలింగేశ్వర శర్మ



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి27 (ప్రజా జ్యోతి):** మండలం చెరువుగట్టు గ్రామంలో ప్రతిష్ట శైవ క్షేత్రం మహాశివరాత్రి రోజున శ్రీ సోమేశ్వర శివగ్యానపీఠం నందు పీఠానికి వీచే ఈ భక్తుల సౌకర్యార్థమై ఏర్పాటు చేసిన శివలింగం స్థాపన లింగోద్భవ సమయాన అత్యంత శాస్త్రవేత్తంగా దేవాలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ. శశిధర్ శర్మ.మంచోత్తమ మధ్య శివలింగ స్థాపన తంతు అత్యంత భక్తి భావంతో నిర్వహించడం జరిగింది. ప్రతిష్టాపనకు సహకరించిన దాతలు సొల్లేటి రామకృష్ణ చారి.ఈ కార్యక్రమంలో శ్రీ సోమేశ్వర శివగ్యానపీఠ అధ్యక్షురాలు పోతులపాటి అరుణ. ధర్మాధికారి జయారపు రామకృష్ణ. సత్యనారాయణ. చుల్లేటి రామకృష్ణ. చుల్లేటి పార్వతమ్మ. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న

### - ప్రశాతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రంలో 41 ఓట్లకు గాను 39 ఓట్లు పోలై 95 శాతం ఓట్లు నమోదు అయ్యాయని అన్నారు. ఉపాధ్యాయ ఎన్నికలు ప్రశాతంగా ముగిసిందని తెలిపారు. అనంతరం పోలీస్ బందోబస్తు నడుమ ఎన్నికల సామాగ్రిని అధికారులు జిల్లా కేంద్రానికి తరలించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, పాల్గొన్నారు.

# మోతె లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

## 91.67% పోలింగ్ నమోదు

### ముగ్గురు అభ్యర్థుల మధ్య హెూరాహెూరీగా పోటీ తో కొనసాగిన పోలింగ్....




**మోతె ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ):**నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వామపక్షాల అభ్యర్థి , బిజెపి అభ్యర్థి , పి ఆర్ టి యు స్వతంత్ర అభ్యర్థి మధ్య ఒరా ఒరిగా పోటీ నడిచింది. ముగ్గురు అభ్యర్థుల యూనియన్ నాయకులు స్టాల్స్ ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్నికలో చురుగా పాల్గొన్నారు. మొత్తం మోతె మండలంలో ఉన్నటువంటి 48 ఓట్ల గాను 44 ఓట్లు నమోదు అయినవి.33 పురుషుల ఓట్లు 11స్రిల ఓట్లు నమోదు అయినట్లుగా పోలింగ్ కేంద్రంలో 91.67% పోలింగ్ జరిగినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు నడుమ మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## ప్రశాంతంగా ముగిసిన శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు

# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

### -స్టాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్ ,వందమంది సిబ్బంది జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్







**నల్గొండ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి తెలిపారు. ఆర్జాలబాయి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన వెర్ హౌస్ గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర దాదాపు 100 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని అన్నారు.స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, టి.యస్.యస్.పి సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటూ, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు. వీరందరూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు విధులు నిర్వహించనున్నారని, స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ 24/7 విధులు నిర్వహించనున్నారని ఎస్పీ తెలిపారు.

# వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పరిశీలన

### - జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు




**సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఎమ్మెల్సీ ఉపాద్యాయ నియోజకవర్గ ఎన్నికలకు గాను జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాలలోని సీసీ కెమెరాలు ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల లో జరుగుతున్న పక్రియను పరిశీలించారు.అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు.జిల్లాలో 2664 ఓట్లకు గాను 2530 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాసరాజు,ఈడీఎం గఫార్,సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ క్రీడల్లో మెరిసిన గిరిజన విద్యార్థి బానోతు శివకృష్ణ






**మఠంపల్లి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి బానోతు శివ కృష్ణ చదువులోనే కాదు ఆటల్లో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు.నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ క్యాంపస్ లో గత రెండు, మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్ కాలేజట్ టోర్నమెంట్ లో భాగంగా హ్యాండ్ బాల్ క్రీడల్లో శివకృష్ణ సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు.అదేవిధంగా ఈనెల 28వ తారీఖున తమిళనాడు రాష్ట్రంలో పీరియర్ యూనివర్సిటీలో జరిగే హ్యాండ్ వాల్ పోటీలకు బానోతు శివ కృష్ణ దక్షిణాది రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.శివకృష్ణ క్రీడల్లో రాణించడం సంతోషకరంగా ఉందని అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కళాశాల ఉపాధ్యాయులు, స్నేహితులు,బంధువులు ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- ఎలాంటి ఫిర్యాదులు అందలేదు
- అందరి సహకారంతో ఎన్నికలు సజావుగా పూర్తి
- కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు
- స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్

మార్చి 3 న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి
- వెబ్ కాస్టింగ్ ద్వారా 12 జిల్లాల పోలింగ్ సరళి పరిశీలన
- అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో
- అత్యల్పంగా హనుమకొండలో పోలింగ్ నమోదు






**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్, వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభం అయిందని తెలిపారు. తనతో పాటు, అదనపు కలెక్టర్, ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏఆర్ఓ లు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎం ఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్ గా ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు, బందోబస్తును ఏర్పాటు చేశామని ,మార్చి 3 న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఆమె తెలిపారు.

**నియోజకవర్గ వ్యాప్తంగా...**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా నియోజక వర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు 16.78 శాతం ఓట్లు నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటలకు 48.68 శాతం, 2 గంటలకు 76.33 శాతం, పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55 శాతం ఓట్లు నమోదయ్యాయి.

**నల్లగొండ జిల్లాలో ఇలా...**

కాగా నల్గొండ జిల్లా వరకు మాత్రమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పరిశీలించినట్లయితే ఉదయం 10 గంటలకు 20.31శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 55.48 శాతం, మధ్యాహ్నం 2 గంటలకు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6 శాతం ఓట్లు పోలయ్యాయి. అదనపు కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్ఓ జె. శ్రీనివాస్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

**జిల్లాల వారీగా పోలైన ఓట్లు...**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 12 జిల్లాలకు సంబంధించి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలైన ఓట్ల శాతం ఈ విధంగా ఉంది. సిద్దిపేట్ జిల్లాలో 166 ఓటర్లు ఉండగా సాయంత్రం 4 గంటల వరకు 156 ఓట్లు పోలయి 93.98 శాతం నమోదయింది. జనగాం జిల్లాలో 1002 ఓటర్లు ఉండగా 156 ఓట్లు 93.98 శాతం నమోదయింది. హనుమకొండ జిల్లాలో 5215 మంది ఓటర్లు ఉండగా 4780 ఓట్లు 91.66 శాతం, వరంగల్ జిల్లాలో 2352 మంది ఓటర్లు ఉండగా 2214 ఓట్లు 94.13 శాతం,మహబూబాబాద్ జిల్లాలో 1663 మంది ఓటర్లు ఉండగా 1571 ఓట్లు 9447 శాతం, భూపాలపెల్లి జిల్లాలో 329 మంది ఓటర్లు ఉండగా 308 ఓట్లు 93.62 శాతం,ములుగు జిల్లాలో 628 మంది ఓటర్లు ఉండగా 583 ఓట్లు 92.83 శాతం, భద్రాద్రి జిల్లాలో 2022 మంది ఓటర్లు ఉండగా 1858 ఓట్లు 91.89 శాతం, ఖమ్మం జిల్లాలో 4089 మంది ఓటర్లు ఉండగా 3804 ఓట్లు 93.03 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 984 మంది ఓటర్లు ఉండగా 950 ఓట్లు 96.54 శాతం, సూర్యాపేట జిల్లాలో 2664 మంది ఓటర్లు ఉండగా 2530 ఓట్లు 94.97 శాతం, నల్గొండ జిల్లాలో 4683 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 4 గంటల వరకు 4433 ఓట్లు పోలై 9466 శాతం నమోదయింది. కాగా సాయంత్రం నాలుగు గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. వారి ఓట్లు కూడా పోలయితే ఓట్ల పోలింగ్ శాతం లో స్వల్ప మార్పు వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 96.54 శాతం అత్యల్పంగా హనుమకొండ జిల్లా లో 91.66 శాతం పోలింగ్ నమోదయింది.

**గతంతో పోలిస్తే పెరిగిన పోలింగ్ శాతం...**

మొత్తం ఓట్లు 20888 ఉండగా పోలైన ఓట్లు 18884 ఓట్లు పోలు అవ్వగా 90.41 శాతం గా నమోదయింది. ఈసారి ఎన్నికల్లో మొత్తం ఓట్లు 25797 ఉండగా సాయంత్రం 4 గంటల వరకు 24132 ఓట్లు పోలై 93.55 శాతంగా నమోదయింది. ఈసారి 3.1 శాతం అధికంగా ఓట్లు పోలయ్యాయి.

**గతంలో నర్సిరెడ్డికి 8976 మొదటి ప్రాధాన్యత ఓట్లు...**

మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి గత ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు 8976 రాగా గెలుపుకు కావలసిన 38 ఓట్లు రెండవ ప్రాధాన్యత ఓట్లలలో వచ్చాయి. గెలుపుకు కావలిసిన 9014 ఓట్లు రావడంతో పూల రవీందర్ పై ఆయన నర్సిరెడ్డి ఘన విజయం సాధించారు. కాగా పూల గత రవీందర్ కు గత ఎన్నికల్లో 6279 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి.







## నాంపల్లిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ 100% నమోదు

**నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజా జ్యోతి):** వరంగల్ ,నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలం వ్యాప్తంగా 33 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉండగా, ఉదయం 11 గంటల వరకు పోలింగ్ 21 శాతం మందకొడిగా సాగింది. పోలింగ్ ముగిసే సమయానికి 100% పోలింగ్ నమోదైనట్లు ప్రిసైడింగ్ అధికారి సైదులు పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మార్చి 3న నల్లగొండ జిల్లా కేంద్రంలో కౌంటింగ్ ఉన్నట్లు తెలిపారు.